# దమ్ముంటె ధైర్యం వస్తుంది

కందుకూరి వెంకట మహాలక్ష్మి

కథ



పొద్దు వాలుతోందంటేనే చింతమ్మ గుండెల్లో గుబులు ప్రారంభమవుతుంది. ఆ గుబులు క్షణక్షణం పెరుగుతుందే తప్ప తరగదు. అది యివాళ చింతమ్మ కి ప్రారంభమయిన గుబులు కాదు. పెళ్ళయిన దగ్గర నుంచీ ప్రారంభమయింది. అయినా రోజూ బెంగే!

ఊళ్ళో నాలుగిళ్ళు అంట్లు తోముకుంటుంది. ఆ ఇళ్ళల్లో వాళ్ళు పెట్టే అన్నం మెతుకులు పిల్ల రంగికి పెట్టి, మిగిలితే ఇంటికి తీసుకెళ్ళి తినడం, లేని రోజు కడుపులో కాళ్ళు పెట్టుకుని పడుకోవడం అలవాటు చేసుకుంది చింతమ్మ.

అలాకూడా బ్రతకనివ్వడా పోతురాజు. రిక్షా తొక్కుతాడని పేరు, కానీ బేరం కట్టడు. అతనికి రిక్షా తొక్కడం బద్దకం. కానీ సాయం కాలం అయ్యే సరికి మత్తుగా తాగడం, బ్రాకెట్లు ఆడటం అలవాటు. ఇంక ఇంటికి దారీ, ఇంట్లో భార్యా బాగా గుర్తుంటారు. రాత్రి వచ్చి అన్నం పెట్టమంటాడు, వుంటే పెడు తుంది. లేకపోతే తిట్టి, తిట్టి మత్తొదిలేదాకా కొడ తాడు. మళ్ళీ మర్నాడికి తాగు డికి డబ్బులిమ్మని అడుగు తాడు. నెల మొదట్లో అంట్లు తోమితే వచ్చే డబ్బులు తీసు కెళ్ళిపోతాడు. ఆ మర్నాటి నుంచీ డబ్బులు లేవంటే ఒళ్ళు హూనం అయ్యేలా తంతాడు. కానీ తనుమాత్రం కష్టపడడు. అంతేగానీ చింతమ్మ డబ్బు లెలా తెస్తుంది?" అన్న ఆలో చన రాదు. చంటిదాన్ని ఎలా పెంచుతొందన్న ఆలోచన గానీ, చింతమ్మ ఏం తింటోందన్న ఆలోచనగానీ ఎప్పుడూ లేదు. పోతురాజుకి సాయంకాలం అయ్యేసరికి తాగకపోతే పిచ్చెక్కి పోతుంది. ఆ తాగడానికి డబ్బులు గడించు కోవాలన్న ఆలోచన రాదా మనిషికి. సాయంకాలం తాగాలి-తప్పదు-దానికి చింతమ్మ డబ్బివ్వాలి-ఎలాగిస్తుంది? అది అతనికి అనవసరం. ఇలా ఈ భాగవతం ఆమె జీవితంలో మామూలు. రాత్రి అయితే చింతమ్మ పాట్లు ఆ దేముడికే తెలుసు. రాత్రల్లా ఆ దెబ్బల నొప్పులకి బాధపడటం, మళ్ళీ మర్నాడు ఉదయం ఆరింటికల్లా పనులకి బయలు దేరటం మామూలయింది.

ఉన్న ఒక్క పిల్లనీ బడిలో వేసి చదివించాలని బడిలో వేసింది. రెండు నెలలు వెళ్ళింది. జీతం

**అబ్రహాం లింకన్**
**(1809-1865)**

12 ఫిబ్రవరి 1809న లింకన్ కెంటకీ రాష్ట్రంలోని హాజన్‌విలా సమీపంలో జన్మించాడు. కొంతకాలం పోస్ట్ మాస్టర్‌గా పనిచేసిన లింకన్ 1836లో లాయర్ వృత్తిని స్వీకరించాడు.1834 నుంచి 1840వరకు ఇల్లినాయిస్ స్టేట్ అసెంబ్లీకి వరుసగా నాలుగుసార్లు ఎన్నికయ్యాడు. 6-11-1860న అమెరికా అధ్యక్షుడయ్యాడు. 1864లో రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.

కట్టకపోతే ఏ స్కూలువాళ్ళు వుంచుకుంటారు? పిల్లదాని జీతానికి దాచిన డబ్బులయ్యా!" అని గోలపెట్టినా వినిపించు కోకుండా ఆ డబ్బులు కూడా తాగడానికి పట్టుకెళ్ళిపోతాడు. అలా పిల్లదాని జీవితం కూడా నాశనం చేస్తున్నాడా తండ్రి. ఇంక ఎనిమిదేళ్ళ రంగిని కూడా తన వెంట తీసుకెళ్ళి చిన్న,చిన్న పన్లు చేయించేది చింతమ్మ.

నెలాఖరు రోజులు కావడంతో చేతిలో డబ్బులు లేవు, ఇంట్లో తిండిగింజలూ లేవు. రాత్రి పోతు రాజొచ్చి అన్నం పెట్టమన్నాడు. ఇంట్లో పొయ్యిలో పిల్లి పడుకుంది. అన్నం పెట్టనందుకు కసితీరా కొట్టాడు. ఆ దెబ్బలకి మంచంమీద పడటంతో చెయ్యి బెణికింది. మర్నాడు పనికి వెళ్ళలేదు. ఆదెమ్మగారు చింతమ్మ పనిలోకి రాలేదేమిటంటూ బంట్రోతుని పంపింది. చింతమ్మ వెళ్ళి తన చెయ్యి బెణికిందని చెప్పి, తన గోడంతా చెప్పింది.

ఆదెమ్మగారి భర్త ఎస్.ఐ. ఆదెమ్మగారు చింతమ్మ కథంతా విని ఇన్నాళ్ళూ నీ భర్త గురించి చెప్పలేదేమిటే? అని అడిగింది. "ఏం చెప్పమంటారమ్మా!" అంటూ గోలపెట్టింది. "వుండు నీ పోతురాజు సంగతి నేను చూస్తా"నంటూ చింతమ్మని పంపేసింది.

పోతురాజు సాయంత్రం ఎప్పటిలాగే వచ్చి చెయ్యి విరిగి బాధపడుతోందనయినా ఆలోచించకుండా కర్రపుచ్చుకుని కొడుతున్నాడు. బైటే వున్న కానిస్టేబుల్సు లోపలికొచ్చి, పోలీస్టేషన్‌కి లాక్కెళ్ళి, జైల్లో పడేసారు. పోతురాజుని.

ఆదెమ్మగారు తన క్వార్టర్సులో వున్న అవుట్‌హవుస్‌లో ఓ గది చింతమ్మకి యిచ్చి వుండమంది. ఆమెచేతికి వైద్యం చేయించింది. భర్త లేకపోతే పోయె వున్నది తిని కంటినిండా నిద్రపోతోంది. ఆదెమ్మగారు దయగల మనిషి. చింతమ్మకి అన్నీ చూసుకుంటుంది. చంటిదాన్ని స్కూలుకి పంపిస్తోంది. దాంతో చింతమ్మకి భర్త జైల్లో వుండటమే బాగుందనిపిస్తోంది.

కటకటాల వెనక వున్న పోతురాజు పరిస్థితి దారుణంగా వుంది.సాయంకాలం అయ్యేసరికి తాగుడు గుర్తొచ్చి మెలికలు తిరిగిపోయేవాడు. ఆ పిచ్చిలో పోలీసు జవాన్లని నోటికొచ్చినట్లు తిట్టసాగాడు.వాళ్ళు లోపలికొచ్చి లాఠీతో పోతురాజుని కుళ్ళబొడిచి వెళ్ళారు.

ఎప్పుడూ దెబ్బలెరగని పోతురాజుకి ఒళ్ళంతా నొప్పులు ప్రారంభమయ్యాయి. ఓప్రక్క తాగుడు లేక కడుపులో గాబరాతో వెర్రెక్కిం చేస్తోంది. మరోప్రక్క ఒళ్ళునొప్పులు. ఏం చెయ్యలేని నిస్సహాయత. అలా వెర్రివాడిలా అరచి, అరచి రాత్రల్లా నిద్రలేక నానా యాతనా పడ్డాడు. ఒకరోజు తట్టుకున్నడు. మర్నాడు మళ్ళీ మామూలు. ఇలా నాలుగురోజులు గడిచేసరికి పోతురాజుకి చింతమ్మా, కూతురు రంగీ గుర్తుకొచ్చారు.

"నన్ను పోలీసులు లాఠీతో కొట్టేసరికి ఒళ్ళంతా నొప్పులతో రాత్రల్లా నిద్ర పట్టలేదు. నేను చింతమ్మని ఏం చేసేవాడిని! రోజూ రాత్రి తప్పతాగొచ్చి దాని ఒళ్ళు హూనం చేసేవాడిని. ఒక్కనాడన్న ఒక్కపైస తిండి గింజలకి యింటికి యిచ్చానా? ఆడకూతురు అది ఎక్కడినుంచి తెస్తుంది? అంట్లు తోమితే వాళ్ళిచ్చే నెలడబ్బులు లాక్కొని తాగేసేవాడిని. ఆ యిళ్ళవాళ్ళు పెట్టే మెతుకులు రంగికి పెట్టి మిగిలింది తెచ్చేది. అది తను తిందోలేదో అడిగేవాడినా? పెట్టింది తినేసి యింకా డబ్బులిమ్మని బాధించేవాడిని. దాని పుట్టింటి వాళ్ళిచ్చిన కాసుగొలుసూ అమ్మేసాను. ఇంట్లో సామాన్లు అమ్మేసాను. ఇంట్లో కుండలూ, దాకలూ తప్ప ఏమున్నాయి? అన్నీ సర్వనాశనం చేసి యింకా డబ్బులిమ్మని వేదిస్తే ఎక్కడినుంచి తెస్తుందన్న ఆలోచన లేకుండా రోజూ కొట్టేవాడిని. ఎంత మూర్ఖుడిని! ఒక్కరోజు లాఠీ దెబ్బలకి తన ఒళ్ళు

ఇంత నొప్పులు చేస్తే పాపం చింతమ్మ నేను కొట్టే దెబ్బలకి ఎలా తట్టుకునేదో!

ఇప్పుడెలాగుందో! ఆరోజు చెయ్యి విరిగేదాకా తన్నింది తనేకదా! మందన్నా వేయించానా? పాపం ఎలాగుందో,ఏం పాట్లు పడుతుందో, చంటిది రంగి ఎలాగుందో! తల్లిని కొడుతుంటే బిక్కచచ్చిపోయేది. ఓ రోజు తల్లిని కౌగిలించుకుని ఏడుస్తుంటే, రెండు తన్ని దాన్ని పక్కకి తోసేసాను. దాంతో దాని తలకి దెబ్బ తగిలి రక్తం కారుతోంటే రంగిని భుజాన్నేసుకొని ఆసుపత్రికి పరిగెత్తింది. తను తండ్రేనా? ఇప్పుడే మనుకుంటుందో? ఈ దొంగసచ్చినోడు జైల్లో ఉన్నాడు, హాయిగా వున్నాను. అనుకుంటుందేమో! తనేనాడు తిండి పెట్టలేదు. కనీసం యిప్పుడు అంట్లు తోముకుంటే వచ్చే డబ్బులతో హాయిగా తింటూ వుంటారు. పాపం చింతమ్మ చెయ్యేలాగుందో!" అంటూ గతాన్ని తల్చుకుని బాధపడసాగాడు.

మర్నాడు ఎస్.ఐ.గారి కాళ్ళు పట్టుకుని "బాబూ యింక బుద్ధిగా వుంటానండీ! నా భార్యని కొట్టను- కూలి చేసుకుని యిల్లు గడుపుకుంటానండీ! నన్ను జైలునుంచి ఒగ్గేయండి సారూ! బుద్దొచ్చింది. ఇంకెప్పుడు తాగనండీ!" అంటూ కాళ్ళు పట్టుకుని ఏడుస్తున్న పోతురాజుని చూసి "యికనుంచి నా జవాన్లు అప్పుడప్పుడు నిన్ను కనిపెడుతూ వుంటారు. నీ భార్యమీద చెయ్యి చేసుకున్నట్లు తెలిస్తే ఒళ్ళు హూనం చేస్తాం తెలిసిందా?" అంటూ పోతురాజుని బెదిరించి మరీ విడిపించాడు.

మనసులో 'చూద్దాంలే'! అనుకుంటూ బైటి కొచ్చాడు పోతురాజు.

ఇంటికెళ్ళిన పోతురాజుకి చింతమ్మా, రంగీ కనపడలేదు. ఇరుగు పొరుగుల్ని అడిగితే ఎస్.ఐ. గారింట్లోనే వుంటోందని చెప్పారు.

భయపడుతూనే గేటు తీసుకుని లోపలికెళ్ళిన పోతురాజుని చూసి ఆదెమ్మ గారు "ఎవరూ" అంటూ బైటికొచ్చింది. "నేనండీ చింతమ్మ మొగుడిని" అంటూ దణ్ణం పెట్టిన పోతురాజుని చూసి, బంట్రోతుని పిలిచి వీడిని బైటికి పంపించండిరా- ఎందు కొచ్చాడీ యింటికి?ఇంకెప్పుడూ రావద్దని చెప్పండి. చింతమ్మ భర్తట! భర్త!! ఎప్పుడన్నా భర్తగా బాధ్యత తీసుకున్నాడా? దాని పేరు చెప్పుకుని లోపలి కెందు కొచ్చాడు ?" అంటూ లోపలి కెళ్ళిపోయింది.

లోపల పన్లు చేస్తున్న చింతమ్మ పోతురాజుని చూసి బైటికొచ్చింది.

""చూడుమావా! ఈ అమ్మగారి దయవల్ల బిడ్డకీ నాకూ ఏలోటూ లేదు. మొగుడులేని వాళ్ళు దేశంలో చాలామందే బ్రతుకుతున్నారు. అలాగే నేనూ బ్రతుకుతున్నాను. పో,పోయి నీబ్రతుకు నువ్వు బ్రతుకు. ఇంక నా జోలికి రాకు అంటూ లోపలికెళ్ళి పోతున్న చింతమ్మతో"ఒలే చింతాలూ, బుద్దొచ్చిందే! ఇంక కష్టపడి పన్జేసి నిన్నూ, బిడ్డనీ పోషించుకుంటానే, ఇంకెప్పుడూ తాగనే, నీ ఒంటిమీద ఒక్క దెబ్బ వెయ్యనే, పువ్వుల్లో పెట్టి పోషించుకుంటానే, నామాట నమ్మే, ఓ చింతాలూ, ఇన్నేళ్ళూ చాలా ఏడిపించానే!" అంటూ బ్రతిమలాడసాగాడు.

ఎల్లెల్లు-మాటలు చెప్పడం కాదు. చెప్పింది చేసి సూపించు. అమ్మేసిన సామాన్లు, నా సొమ్ములు తే- అప్పుడే నిన్ను నమ్మేది. అంతదాకా నా జోలికి రాకు. నాకు అమ్మగారిదీ, అయ్యగారిదీ దన్నుంది. అంటూ వీధి తలుపేసింది చింతమ్మ.

పోతురాజు అనుకున్నాడు. ఎక్కడో అక్కడ కూలిపని వెతుక్కుని, చింతమ్మ సొమ్ములు, సామాన్లు కొని, చింతమ్మనీ, రంగినీ తీసుకురావాలి. జైలునుంచి తప్పించుకోడానికి ఎస్.ఐ.గారితో చెప్పిన కల్ల మాటలు నిజం చెయ్యాలి. నిజంగా యిప్పుడు బుద్ధి వచ్చింది. చింతమ్మ కోరిక తీర్చాలి.

"నిజమే! అది మాత్రం ఎన్నేళ్ళు ఓర్చుకుంటుంది! ఎంత పెద్దశిక్ష వేసింది చింతాలు! పోలీసోళ్ళ లాఠీ దెబ్బలకంటె గట్టిగా తగిలాయి చింతమ్మ మాటలు. దేవుడా! యింక జీవితంలో తిన్నగా బ్రతకాలి. అనుకుంటూ వెనుదిరిగాడు పోతురాజు.

పోతురాజుని చింతమ్మ, ఆదెమ్మగార్లు ఆనందంగా చూసారు. ★

**పదిలైన్లకు మించని అణువుల్లాంటి మినీకవితలకు స్వాగతం.**